

మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 3 | సంచిక : 357 | ఆగస్టు 28 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-

రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సామర్థ్యం, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

మన దునియా

మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

రేసులో రాములమ్మ.. మంత్రి పదవిపై విజయశాంతి పేరు తెరపైకి?

కొండా సురేఖపై చర్యల చర్చ.. ఖాళీ అయ్యే స్థానంపై అధిష్టానం కసరత్తు । బీసీ మహిళా కోటాలో విజయశాంతికి అవకాశం

మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 27

మంత్రి కొండా సురేఖ వ్యవహారం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనకు చేరిన నేపథ్యంలో తెలంగాణ రాజకీయాల్లో మంత్రి పదవిపై కొత్త చర్చ మొదలైంది. సురేఖను మంత్రివర్గం నుంచి తప్పిస్తే, ఆమె స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనే దానిపై కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బీసీ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతి పేరు ప్రధానంగా వినిపిస్తోంది.సురేఖ స్థానంలో బీసీ మహిళకు అవకాశం కల్పించే అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా, విజయశాంతి తన అభ్యర్థిత్వాన్ని పార్టీ పెద్దల వద్ద వినిపిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారనే అంశాన్ని విజయశాంతి వర్గాలు గుర్తు చేస్తున్నట్లు సమాచారం. ఢిల్లీ స్థాయిలో ఆమెకు అనుకూలంగా లాబీయింగ్ జరుగుతున్నట్లు ప్రచారం ఊపందుకోవడంతో, కొండా సురేఖ స్థానంలో రాములమ్మకు అవకాశం దక్కుతుందా అనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. అయితే సురేఖపై తుది నిర్ణయం వెలువడిన తర్వాతే మంత్రి పదవి భర్తీపై అధికారిక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం విజయశాంతి పేరు ఆశావహుల జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

ఉద్యోగులకు సిఎంపిఎఫ్ ఫెన్షన్ సేవలు పారదర్శకంగా అందించడమే లక్ష్యం

మన దునియా, ఆగస్ట్ 27,మంచిర్యాల జిల్లా

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సీఎం పి ఎఫ్ సమీక్ష సమావేశం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగినదని.సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ్ (సిఎంపీఫ్), పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్లు (రీజన్-2) వై. భరత్ కుమార్ గోవర్ధన్ తెలిపారు.సి-కేర్స్ పోర్టల్: సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లావాదేవీలన్నీ సంపూర్ణంగా సి-కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు.'ప్రయాస్' విధానం: కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు 'ప్రయాస్' అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చారు.?జీరో పెండింగ్ (జీరో పెండింగ్): కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ 'జీరో పెండింగ్' లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు.ఏరియా లో ఉన్న సంక్షేమ అధికారులు వారి వారి గనులలో పెండింగ్ లో ఉన్న పిఎఫ్, పెన్షన్స్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేయాలని కోరగా. సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ పెండింగ్ లో ఉన్న ప్రతి క్లైమ్ ను త్వరగా పరిశీలించి క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు.మధ్యవర్తుల ప్రమేయం రహితం: దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కార్మికులు నేరుగా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగులెవరూ ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటన సందర్భముగా

సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ వై. భరత్ కుమార్ ని మందమర్రి ఏరియా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సీ.ఎం.పి.ఎఫ్ సిబ్బంది ఎస్ ఎస్ ఏ, అనిత, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, వివిధ గనుల సంక్షేమాధికారులు, సింగరేణి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అలిశెట్టి గంగాధర్ కు నివాళులు అర్పించిన హైకోర్టు న్యాయమూర్తులు

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మి నారాయణ తండ్రి గంగాధర్ పార్థీవ శరీరానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే. లక్ష్మణ్, జస్టిస్ తుకరాంజీ, జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ వాకటి రామకృష్ణ రెడ్డి, జస్టిస్ గౌస్ మీర మహినొద్దీన్ లు ఘన నివాళులు అర్పించారు. బుధవారం అలిశెట్టి గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఆయన మృతి విషయం తెలుసుకున్న న్యాయమూర్తులు హైదరాబాద్ నుండి బయలుదేరి గురువారం ఉదయం నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలోని లోని గంగాధర్ నివాసానికి చేరుకుని ఆయన పార్థీవ శరీరానికి పుష్పాంజలి ఘటించి నివాళులు తెలియజేశారు. జస్టిస్ లక్ష్మీ నారాయణ ఓదార్చారు.గంగాధర్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నిజామాబాద్ అదనపు జిల్లాజడ్జి హరీష, జూనియర్ సివిల్ జడ్జి వడ్డి హరి కుమార్,నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు,న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు కుమార్ దాస్, టక్కర్ హన్మంత్ రెడ్డి, బండారి కృష్ణనంద్,, పడిగల వెంకటేశ్వర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి, ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యులు లోక భూపతి రెడ్డి, కిష్టయ్య, మురళి, రాజేశ్వర్ తదితరులు పూల మాలలు వేసి ఆయా బార్ ల తరపున నివాళి అర్పించారు.

సాంపల్లిలో ఉద్రిక్తత.. కువైట్?లో హత్యకు గురైన కైలాష్ మృతదేహంతో ఆందోళన

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం కోరట్?పల్లి గ్రామానికి చెందిన.కువైట్‌లో హత్యకు గురైన కోరట్‌పల్లి యువకుడి మృతదేహం ఎట్టకేలకు ఐదునెలల తర్వాత స్వగ్రామానికి చేరుకుంది.కువైట్?లో హత్యకు గురైన కోరట్?పల్లి యువకుడి మృతదేహం ఎట్టకేలకు ఐదునెలల తర్వాత స్వగ్రామానికి చేరుకుంది. దీంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. మృతుని కుటుంబ సభ్యుల ఆందోళన..కైలాష్‌ను హత్య చేసిన మేలయ తండాకు చెందిన గణేష్?ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మృతుని కుటుంబ సభ్యులు బంధువులు, సాంపల్లి తండా వద్ద రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. నిందితుడు గణేష్?ను శిక్షించేవరకు ఆందోళన విరమించేది లేదని బైటాయించారు. ఈ క్రమంలో కైలాష్ మృతదేహన్ని ఇందల్వాయి టోల్ ప్లాజా నుంచి లోలం, మల్లాపూర్ మీదుగా కోరట్ పల్లి తండాకు తరలించారు. మృతుని బంధువులు ఆగ్రహించి మేలయ తండాలోని నిందితుడు గణేష్ ఇంటిపై దాడి చేశారు.డిచ్‌పల్లి సీఐ వినోద్, ఎస్సై అరీఫ్ ఆందోళనకారులకు నచ్చజెప్పి శాంతింపజేశారు. చట్ట ప్రకారం నిందితుల్ని శిక్షిస్తామని పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం కోరట్?పల్లి తండాకు చేరుకుని కైలాష్ మృదేహానికి కన్నీళ్ల మధ్య అంత్యక్రియలు జరిపారు. కువైట్?లో మార్చి 19న జరిగిన ఘటనలో కైలాష్ హత్యకు గురయ్యాడు. కైలాష్ మృతదేహం కోసం కుటుంబ సభ్యులు చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఐదు నెలల తర్వాత మృతదేహం స్వదేశానికి చేరుకుంది.

సోమయాజులు వి రామమూర్తి కి ఘనంగా వీడ్కోలు

మన దునియా, ఆగస్ట్ 27,మంచిర్యాల జిల్లా

సోమయాజులు వి. రామమూర్తి, జీఎం ఈ అండ్ ఎం) కార్పొరేట్ ఆగస్టు 31, 2026న పదవీ విరమణ పొందనున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం నాడు వారికి ఘన వీడ్కోలు సభ నిర్వహించారు.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని, సోమయాజులు వి. రామమూర్తి సంస్థకు అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా ఏరియా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో సిహెచ్‌పిల పనితీరు మెరుగుపరచడంలో సోమయాజులు వి. రామమూర్తి అందించిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు ఎలాంటి మచ్చ లేకుండా, పూర్తి నిబద్ధతతో పనిచేసి సంస్థ ప్రగతికి ఆయన విశేష తోడ్పాటు అందించారని అభినందించారు.?ఈ వీడ్కోలు సమావేశంలో ఎస్ వో టూ జీఎం శ్రీ జి.ఎల్. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ ఎం బాలాజీ భగవతి జా,ఏ జి ఎం, ఎఫ్ అండ్ ఏ శ్రీ ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కేకే ఏజెంట్ శ్రీ ఖాదిర్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రాంబాబు, కేకే ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్, వంశీధర్, డీజీఎం (ఐ ఈ డి) శ్రీ కిరణ్ కుమార్, ఆర్కే పి, సి హెచ్ పి, ఎస్ ఈ, చంద్రమౌళి, ఎస్ ఈ (ఈఅండ్ ఎం) నరేష్ తదితర అధికారులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మన దునియా, ఆగస్ట్ 27,మంచిర్యాల జిల్లా

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యాలయంలోని వంటశాల, భోజనశాలలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాలయంలో అందుతున్న విద్యా బోధన, వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

పిడిఎఫ్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న నిందితుడు అరెస్ట్

మన దునియా, ఆగస్ట్ 27,మంచిర్యాల జిల్లా

ఉన్నతాధి కారంల ఆదేశాలు మేరకు దేవాపూర్ పోలీసు వారు వాహనా తనికి నిర్వహిస్తుండగా, సుమారు 4:30 గంటలకు ధర్మారావుపేట వైపు నుండి కొండాపూర్ గ్రామం వైపు అనుమానాస్పద పరిస్థితుల్లో వెళుతున్న ఒక మహేంద్ర బుల్లోరా పికప్ వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ టీజీ 24 ა 1643 ను గుర్తించి తనిఖీ చేయగా అందులో పిడిఎఫ్ బియ్యం ఉన్న 112 పిడిఎస్ బియ్యం సంచులు ఒక్కో సంచి సుమారు 50 కిలోల బరువుతో మొత్తం 56 క్వింటలు సుమారు 1,12,000 విలువైన బియ్యం ఉన్నట్లు గుర్తించారు, విచారణ చేయగా వారు నాయిని సతీష్ అమరావతి ఉపేందర్ అని తెలిపారు విచారణలో నాయిని సతీష్ తాను చుట్టుపక్క గ్రామాల్లో పిడిఎస్ బియ్యంను 16 రూపాయలు కొనుగోలు చేసి అదే బియ్యాన్ని కోడూరి శ్రీనివాస్ నివాసం చెన్నూర్ వారికి విక్రయిస్తూ ఉంటానని తెలిపాడు. అనంతరం నిందితులను మహేంద్ర బుల్లోరా పికప్ వాహనం ను ఉదయం 0600 గంటలకు పిఎస్ దేవాపూర్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవపూర్ ఎస్సై ఏ గంగారం మాట్లాడుతూ వీడియోస్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించడం కొనుగోలు చేయడం విక్రయించడం నిల్వ చేయడం లేదా అక్రమంగా రవాణా చేయడం వంటి చర్యలు పాల్పడే రేషన్ డీలర్లు రవాణా దారులు మరియు ఇతరులను హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో సరుకులు అక్రమ తరలింపు లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని దేవాపూర్ ఎస్సై గంగారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

సీపీ సాయిచైతన్యకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

రాఖీ పండుగ శుభాకాంక్షలు

పురస్కరించుకుని ప్రజాపిత బ్రహ్మకుమారీలు గురువారం సీపీ కార్యాలయానికి వచ్చారు.

నిజామాబాద్ మన దునియా ప్రతినిధి:

నిజామాబాద్? సిపి రాఖీ పండుగను పురస్కరించుకుని ప్రజాపిత బ్రహ్మకుమారీలు గురువారం సీపీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్యను కలిశారు. శాంతియుతంగా జరుపుకోవాలి బ్రహ్మకుమారీలు పోలీస్ కమిషనర్ కు రాఖీ కట్టి , రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి భద్రత, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. రాఖీ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీక అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బ్రహ్మకుమారీలు వనజ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కాన్పూర్ లో కూలిన శిక్షణ విమానం.?

మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 27

ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ గంగా బ్యారేజ్ సమీపంలో గురువారం ఘోర విమాన ప్రమాదం సంభవించింది. నారత్యాపుర, గ్రామం వద్ద శిక్షణ కోసం ఉపయోగిస్తున్న ఒక చిన్న విమానం గంగా నది సమీపంలోని వ్యవసాయ క్షేత్రాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్న పైలట్, కో-పైలట్ ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాల య్యారు.శిక్షణలో భాగంగా గగనత లానికి ఎగిరిన ఈ విమానం, కొద్దిసేప టికే సాంకేతిక లోపం లేదా ఇతర కారణా లతో నియంత్రణ కోల్పోయి నేరుగా పొలాల్లో కూలిపోయి నట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఈ ఘటనపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమా దంలో మరణించిన పైలట్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థి స్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢసాను భూతిని తెలియ జేశారు. ఆ కుటుంబాలకు ఈ తీరని లోటును భరిం చే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షిం చారు. కాగా, ప్రమాద కారణాలపై అధికారులు ఇప్పటికే సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.

నేపాల్ వరదల్లో 300 మంది భారతీయులు గల్లంతు?

మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 27

నేపాల్‌లో ఆకస్మిక వరదలు రసువా ప్రాంతంలో భోటేకోషి, త్రిశూలి నదులు వినాశకరమైన వర దలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇప్పటికే వందల సంఖ్యలో జనాలు మృతి చెందగా.. చాలామంది గల్లంతయ్యారు. అయితే.. ఈ వరద ల్లో తెలుగు వాళ్లు కూడా గల్లంతు అవ్వడం కలకలం సృష్టిస్తోంది. నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతయిన వారి సంఖ్య అంతకంతకు పెరుగుతుంది, ఈ జల ప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖానల్, గురువారం వెల్లడించారు. ఈ విషాద ఘటనలో మృతుల సంఖ్య 175 కు పెరిగింది.అయితే, నేపాల్ లోని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం ఈ అకస్మిక వరదల కారణంగా 826 మంది ఆచూకీ గల్లంతయింది, వారిలో 85 మంది భద్రత సిబ్బంది కాగా 142 మంది వివిధ హైడ్రోపవర్ కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగు లు ఉన్నారు. అనా రోగ్యం కారణంగా గదుల్లోనే ఉండిపో యిన 16 మంది యాత్రికులు ప్రస్తుతం సురక్షిత ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం. కంటికి రెప్పలా చూసుకునే తమ వారు సుదూర ప్రాంతంలో గల్లంత య్యారని తెలిసి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి: టీజీఈజేఏసీ

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని టీజీఈజేఏసీ జిల్లా ఛైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని టీజీఈజేఏసీ జిల్లా ఛైర్మన్?, టీఎన్జీవోస్? జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్? కుమార్? పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని నిజామాబాద్ ధర్నాచౌక్?లో భారీ ఎత్తున తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈహెచ్ఎస్ అమలులో నిర్లక్ష్యమెందుకు.. ఉద్యోగుల ఆరోగ్య పథకం ఎహెస్ అమలులో అధికారుల అలసత్వం ఎందుకు వహిస్తున్నారని సుమన్? ప్రశ్నించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి 2వ పే రివిజన్ కమిటీ నివేదిక అమలు, ఆరు పెండింగ్ డీఏల విడుదల, సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్? అమలు, ఈహెచ్?ఎస్?ను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్? చేశారు. ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు, ఆరోగ్య కార్డుల వినియోగం, చికిత్స అందుబాటు, ఎంపానెల్ చేసిన ఆస్పత్రుల్లో సేవలు, వైద్య బిల్లుల పరిష్కారం తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

టి జేఏసీ రెండో పీఆర్?సీ కమిటీ నివేదికను అమలు చేయాలి..

గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు పెన్షనర్స్, వర్కర్స్ తదితరులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 2వ పే రివిజన్ కమిటీ నివేదికను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. జూన్ 2 లోపు పీఆర్?సీ నివేదికను కమిటీ నుండి తెప్పించుకొంటామనే సీఎం ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం, కుటుంబ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు తగిన వేతన సవరణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ధర్నాలో తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్? పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదు..

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని టీజీఈజేఏసీ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ పులగం దామోదర్ రెడ్డి, కో ఛైర్మన్ చకినాల అనిల్ కుమార్ స్పష్టం చేశారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని టీజీఈజేఏసీ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ పులగం దామోదర్ రెడ్డి, కో ఛైర్మన్ చకినాల అనిల్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో టీజీఈజేఏసీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ ఎంప్లాయిస్ నాలుగు డిమాండ్ల సాధన కోసం.. పీఆర్సీ ఆరు పెండింగ్ డీఏలు, పది వేల కోట్ల బకాయి బిల్లులు, సీపీఎస్ రద్దు అనే నాలుగు ప్రధాన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న మహాధర్నాలో భాగంగా కామారెడ్డిలో ధర్నాను విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా నాయకత్వాన్ని అభినందించారు. ఇది ఉద్యోగుల ప్రభుత్వం అని, ఉద్యోగుల సమస్యలన్నీ తాము పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పీఆర్సీకి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇంతవరకు ప్రకటించకపోవడం, అమలు చేయకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

రాష్ట్రంలోనూ ఆరు డీఏలు పెండింగ్?లో లేవు..

రాష్ట్రంలోనూ ఆరు డీఏలు పెండింగ్ లో లేవని, ఒక్క తెలంగాణలోనే ఉండటం దురదృష్టకరమని, వెంటనే వాటిని ప్రకటించాలని టీజీఈజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రూ.పది వేల కోట్ల పెండింగ్ బిల్లుల కారణంగా పెన్షనర్లు తీవ్ర అవస్థలు పడుతున్నారని, వారి బాధను ప్రభుత్వం గమనించాలని, ప్రభుత్వంలో భాగస్వాములైన వారు ఎన్నో ఏళ్లుగా అందించిన సేవలను గుర్తించి వెంటనే బిల్లులను విడుదల చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి దానిని అమలు చేయకుండా మేనిఫెస్టోను అవమానపరుస్తున్నారని మండిపడ్డారు.ఉద్యోగుల ప్రధాన హక్కులైన పీఆర్సీ, ఆరు పెండింగ్ డీఏలు, పది వేల కోట్ల పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు ప్రకటించే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఉద్యమ షెడ్యూల్ లో భాగంగా సెప్టెంబర్ 10న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర మహాధర్నాకు లక్షల మంది ఉద్యోగులు హాజరై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో టీజీఈజేఏసీ జిల్లా సెక్రెటరీ జనరల్ దేవేందర్, అడిషనల్ సెక్రెటరీ జనరల్ కుషాల్, కో ఛైర్మన్లు ఆకుల బాబు, పంపరి ప్రవీణ్ కుమార్, రాజు, లింగం, బషీర్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎల్లారెడ్డి, ప్రేమ్ కుమార్, చక్రధర్, నాగరాజు, సాయిరెడ్డి, దేవుల, ముజుబొద్దీన్, విఠల్ రావు, హనుమంత్ రెడ్డి, పర్వతయ్య, నీలం లింగం, మనోహర్, రాజకుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వరుస అల్పపీడనాలు - ఈ జిల్లాలకు భారీ వర్షాల పై హెచ్చరిక..!!

మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 27

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. మరో వేసవి కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి. మరి కొన్ని ప్రాంతాల్లో వానలు కురుస్తున్నాయి. ఈ సమయంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో వరుసల అల్ప పీడనాల ప్రభావంతో ఏపీ, తెలంగాణలో పలు ప్రాంతాల్లో వర్షాలు కరుస్తాయని అంచనా వేసింది. ఈ మేరకు ముందస్తు హెచ్చరిక చేసింది.తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ బంగ్లాదేశ్, దానిని ఆనుకుని ఉన్న గంగానది పశ్చిమ బెంగాల్ మీదుగా కేంద్రీకృతమై ఉన్న ఉపరితల ఆవర్తనం, ప్రభావంతో పాటుగా ఆగస్టు 29వ తేదీ 2026 అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది. తెలంగాణ, దానిని ఆనుకుని ఉన్న రాయలసీమ మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ఇప్పుడు దక్షిణ తెలంగాణ, దాని పరిసర ప్రాంతాల మీదుగా సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది.

మూడు రోజులు వర్షాలు పడే ఛాన్స్

దీంతో తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వెల్లడించింది. దక్షిణ కోస్తాతో పాటుగా సీమ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని అంచనా వేసింది. అల్పపీడనం, ఉపరి తల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఈ జిల్లాలకు స్థానిక వాతావరణ శాఖ అప్రమత్తత జారీ చేసింది. అలాగే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాయంత్రం లేదా రాత్రి వేళల్లో చినుకులు పడే అవకాశం ఉందని తెలిపింది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

పోలీసు అన్నయ్యలకు ముందస్తు రక్షాబంధన్

- **షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో వేడుకలు**
- **పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ**

మన దునియా,షాద్‌నగర్:ఆగస్టు 27

షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో పోలీసు అన్నయ్యలకు ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం అసెంబ్లీ ఇన్‌చార్జ్ పుట్నాల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. సీతారాంకు బీజేవైఎం నాయకులు ముందస్తు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, స్వీట్లు అందించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా విధుల్లో ఉంటూ ప్రజలకు భద్రత కల్పిస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు ప్రతీక అని, పోలీసు సిబ్బందితో సోదరభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేవైఎం నాయకులు తెలిపారు. సమాజంలో శాంతి, భద్రత కోసం పోలీసులు చేస్తున్న కృషికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు వివేక్, విజయ్, ప్రశాంత్, రాధిక, నందిని, పూజ, ఫలక్, మనోజ్ఞ, శ్రేయ, హారిక, సరిత, నందిని, శ్రీనిధి, శ్రీజతో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

షాద్‌నగర్‌లో ఘనంగా ఖేలో ఇండియా సంవాద్

ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

విశిష్ట అతిథులుగా షాద్ నగర్ బిజెపి నేతలు

మన దునియా,షాద్‌నగర్:ఆగస్టు 27

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలం సింబయోసిస్ సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ స్టడీస్ క్యాంపస్‌లో నిర్వహించిన 'ఖేలో ఇండియా సంవాద్ – – ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, ముస్కాన్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. దేశంలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రధాని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా ఒక అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. యువత క్రీడా రంగంలో రాణించడం ద్వారా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహిస్తున్నట్లు డీకే అరుణ తెలిపారు. ఇందులో భాగంగా ఇటీవల మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఖేల్ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. యువతను క్రీడల వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ఖేల్ మహోత్సవ్‌లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎంపీ డీకే అరుణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కకునూరు వెంకటేష్ గుప్తా, చెంది మహేందర్ రెడ్డి, ముచర్లపల్లి జనార్దన్ రెడ్డి, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వంశీకృష్ణ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

పీఆర్సీ వెంటనే ప్రకటించాలి జేఏసీ నాయకులు

పెండింగ్ డీఏలు విడుదల చేసి, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్

మన దునియా,వరంగల్ ,ఆగస్టు 27

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ పిలుపుమేరకు ములుగు జిల్లా కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జాక్ లీడర్ డా. దామెర రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉద్యోగుల భవిష్యత్‌కు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించి, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయడం ద్వారా ఉద్యోగులకు ఆర్థికంగా కొంత ఊరట కల్పించాలని, పీఆర్సీపై స్పష్టమైన ప్రకటన చేసి ఉద్యోగుల్లో నెలకొన్న అనిశ్చితికి తెరదించాలని కోరారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రతపై ఆందోళన చెందుతున్నారని, అందువల్ల ఓపీఎస్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ.

- **రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.**
- **జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టిన ...**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

మన దునియా,ములుగు జిల్లా:ఆగస్టు 27

రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ధదే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, జి. సంపత్ రావులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రాఖీ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మద్యమ ద్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

టాలీవుడ్ సీనియర్ నటుడు జీవీ నారాయణ రావు కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత జీవీ నారాయణ రావు (73) బుధవారం సాయంత్రం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ విషాద వార్తను నటి కరాటే కల్యాణి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణా జిల్లా కురుమద్దాలి గ్రామంలో జన్మించిన నారాయణ రావు, బాల్యం నుంచి కళల పట్ల ఆసక్తి పెంచుకున్నారు. భరతనాట్యం, కూచిపూడితో పాటు నటనలోనూ ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. మద్రాస్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన ఆయన, సూపర్ స్టార్ రజనీకాంత్‌కు సహపాఠి. 1976లో దిగ్గజ దర్శకుడు కె. బాలచందర్ తీసిన 'అంతులేని కథ' చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు. విశేషమేమిటంటే, తొలి చిత్రంలోనే తన నటనకు గాను ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డును అందుకుని తన ప్రతిభను చాటుకున్నారు.దాదాపు ఐదు దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రస్థానంలో 100కు పైగా చిత్రాల్లో నటించారు. 'చిలకమ్మ చెప్పింది', 'గ్యాంగ్ లీడర్', 'హిట్లర్', 'యముడికి మొగుడు' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలలో ముఖ్యపాత్రలు పోషించారు. నటుడిగానే కాకుండా 'దేవాంతకుడు', 'ఇంటికో రుద్రమ్మ', 'యముడికి మొగుడు' వంటి చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. చిరంజీవి, రజనీకాంత్‌లతో ఆయనకు మంచి స్నేహసంబంధాలు ఉన్నాయి. వెండితెరతో పాటు పలు టీవీ సీరియళ్లలోనూ నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు.జీవీ నారాయణ రావు మృతి పట్ల మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది.

రకుల్ నోట శూర్పణఖ కథ.. తెలియని విషయాలు బయటపెట్టిన నటి!

'రామాయణ'లో శూర్పణఖగా రకుల్

పాత్రలోని అనేక కోణాలు ఆకర్షించాయని చెప్పిన హీరోయిన్

స్క్రిప్ట్ ద్వారా శూర్పణఖ గురించి తెలియని విషయాలు తెలిసాయని చెప్పిన వైనం

ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జీవితం చూపిస్తారని వెల్లడి

నవంబర్ 6న 'రామాయణ: పార్ట్-1' విడుదల

రామాయణంలో శూర్పణఖ అంటే చాలామందికి వెంటనే గుర్తుకొచ్చేది ప్రతినాయకురాలి పాత్రే. కానీ, 'రామాయణ' చిత్రంలో తాను పోషిస్తున్న శూర్పణఖ పాత్రలో అంతకుమించిన కోణాలున్నాయని నటి రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. ఆ పాత్రలోని అనేక అంశాలు తనను ఈ సినిమా వైపు ఆకర్షించాయని తెలిపింది.రావణుడి సోదరిగా శూర్పణఖ పాత్రలో రకుల్ కనిపించనుంది. లంకలో అత్యంత అందమైన మహిళల్లో ఆమె ఒకరని చెబుతారని రకుల్ గుర్తుచేసుకుంది. ఆమెకు అహంకారం ఉన్నప్పటికీ.. పాత్రలో చాలా కోణాలున్నాయని చెప్పింది. నటిగా అలాంటి పాత్రలను ఆవిష్కరించడం ఆసక్తికరంగా ఉంటుందని తెలిపింది. స్క్రిప్ట్ చదివే వరకు శూర్పణఖ జీవితం గురించి తనకు తెలియని విషయాలు చాలానే ఉన్నాయని రకుల్ చెప్పింది. లక్ష్మణుడు ఆమె ముక్కు కోసిన ఘటనకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలను సినిమాలో కొత్త కోణంలో చూపిస్తున్నట్లు వెల్లడించింది. రాముడిని శూర్పణఖ ఎలా కలుస్తుందన్న విషయాల్లోనూ కొత్త అంశాలు తెలుసుకున్నానని తెలిపింది. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, సన్నీ డియోల్, రవి దూబే కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. 'రామాయణ: పార్ట్-1' 2026 నవంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా కృషి చేయాలి.

- **ఆరు నెలల్లో రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.**
- **అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

మన దునియా,ములుగు జిల్లా:ఆగస్టు 27

వెనుకబడిన ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా అధికారులు చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నీటిపారుదల, రహదారులు--భవనాలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ నీటిసరఫరా, జాతీయ రహదారులు, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, తెలంగాణ వైద్య సేవలు--మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, విద్యా--సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, పర్యాటక శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులను శాఖలవారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టాల్సిన నూతన అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత ప్రాజెక్టులకు సమగ్ర అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతికి సంబంధించిన వివరాలను శాఖలవారీగా నమోదు చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, పనులను సకాలంలో పూర్తి చేయని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నిరంతరం రామప్ప సరస్సుకు తరలించే సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సూచించారు. రామప్ప సరస్సు నుంచి ములుగు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలను రూపొందించాలన్నారు.రామప్ప ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతోపాటు నూతన పర్యాటక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మేడారం జాతర ప్రాంతంలో జంపన్నవాగు సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. మేడారంలో నూతనంగా నిర్మించనున్న అతిథిగృహాన్ని రెడ్డిగూడెం ప్రాంతంలోని గుట్టపై నిర్మించే అవకాశాలను పరిశీలించాలన్నారు.మేడారం రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కర ఘాట్ వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో కొనసాగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మల్లూరు ప్రాంతంలో నూతన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల, నర్సింగ్ కళాశాలతోపాటు జిల్లాలో కొనసాగుతున్న ఇతర భవన నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో, నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు విధి నిర్వహణను బాధ్యతగా భావిస్తూ ఉత్తమ పనితీరుతో ప్రజల ప్రశంసలు పొందాలని మంత్రి సూచించారు.అనంతరం మంత్రి సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాల భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.గోదావరి జలాలు ఈ ప్రాంతం నుంచి అనేక ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ, స్థానికంగా సాగునీటి సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.రామప్ప--లక్నవరం అనుసంధాన పనులు, పొట్లాపూర్ ఎత్తిపోతల పథకం, రామచంద్రాపురం--మల్లంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న, చేపట్టబోయే పనుల పురోగతితోపాటు వాటికి అవసరమైన భూసేకరణ ప్రక్రియపై సమీక్షించినట్లు తెలిపారు.రామప్ప సరస్సును నింపడం వల్ల పరిసర ప్రాంతాల్లోని భూములు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో అవసరమైన భూసేకరణ చేపట్టి, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.నీటిపారుదల శాఖ పరిధిలో అవసరమైన ఘాట్ల నిర్మాణంతోపాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని సూచించినట్లు వెల్లడించారు.కొన్ని కార్యాలయాల్లో అధికారులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు నిర్ణీత సమయానికి విధులకు హాజరుకావాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు మంత్రి సీతక్క తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సన్నీ లియోన్ పై నమోదైన కేసును కొట్టేసిన కోర్టు

బాలీవుడ్ నటి సన్నీ లియోన్, ఆమె భర్త డేనియల్ వెబర్‌లకు ముంబై సెషన్స్ కోర్టులో భారీ ఊరట లభించింది. వారిపై నమోదైన చీటింగ్, క్రిమినల్, నమ్మకద్రోహం కేసును కోర్టు కొట్టివేసింది. ఒక తెలుగు సినిమా ఆఫర్ విషయంలో రూ. 1.75 కోట్ల లావాదేవీకి సంబంధించి, తనకు రావలసిన రూ. 70 లక్షలకు పైగా కమీషన్ బకాయిలు చెల్లించకుండా మోసం చేశారంటూ టాలెంట్ కోఆర్డినేటర్ ఓం ప్రకాశ్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ కీలక తీర్పును వెలువరించింది.గతంలో ఇదే అంశంపై జైన్ మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించగా... 2024 అక్టోబర్‌లో ఆ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది. దానిని సవాలు చేస్తూ ఆయన దిండోషి అదనపు సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, కేసు విచారణలో భాగంగా పన్ను ఇన్వాయిస్‌లు, ఇతర పత్రాలను పరిశీలించిన అదనపు సెషన్స్ జడ్జి పి.ఏ. సానే.. ఈ వ్యవహారం కేవలం రెండు పక్షాల మధ్య జరిగిన వాణిజ్య లావాదేవీల ఒప్పందానికి సంబంధించినది మాత్రమేనని స్పష్టం చేశారు.ఒప్పందం ప్రకారం చెల్లింపులు జరగకపోవడం లేదా ఆర్థిక వివాదాలు తలెత్తడం వ్యాపారపరమైన ఉల్లంఘన మాత్రమే అవుతుందని, దానికి క్రిమినల్ నేరం (మోసం లేదా నమ్మకద్రోహం) రంగు పులమలేమని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మొదటి నుంచే మోసం చేసే దురుద్దేశం ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉంటేనే దానిని క్రిమినల్ కేసుగా పరిగణించవచ్చని పేర్కొంటూ ఓం ప్రకాశ్ జైన్ పిటిషన్‌ను కొట్టేస్తూ సన్నీ లియోన్ దంపతులను నిర్దోషులుగా పేర్కొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number

లంకపై టెస్ట్ సిరీస్ గెలిచినా డబ్ల్యూటీసీలో టీమిండియా స్థానం అదే!

సోనల్ దినూష అద్భుత శతకంతో రెండో టెస్టు డ్రా

శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను 1-0తో గెలుచుకున్న భారత్

అయినప్పటికీ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 5వ స్థానానికే పరిమితమైన టీమిండియా

పాయింట్ల శాతం 53.33 నుంచి 51.52కు పడిపోవడంతో నిరాశ

ఫైనల్ చేరాలంటే రాబోయే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లు కీలకం

శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-0 తేడాతో కైవసం చేసుకుంది. అయితే, ఈ విజయం టీమిండియాకు పూర్తిస్థాయి ఆనందాన్ని ఇవ్వలేకపోయింది. కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు డ్రాగా ముగియడంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఈ డ్రా కారణంగా విలువైన పాయింట్లు కోల్పోయిన శుభ్‌మన్ గిల్ సేన, పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలోనే నిలిచిపోయింది. సిరీస్ గెలిచినప్పటికీ, పట్టికలో పురోగతి సాధించలేకపోవడం జట్టును నిరాశపరిచింది. రెండో టెస్టు ప్రారంభానికి ముందు 53.33 పాయింట్ల శాతంతో (పీసీటీ) ఉన్న భారత్, ఈ డ్రా ఫలితంతో 51.52 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో 2023 విజేత ఆస్ట్రేలియా (80%), 2025 విజేత దక్షిణాఫ్రికా (75%), 2021 ఛాంపియన్ న్యూజిలాండ్ (72.22%), బంగ్లాదేశ్ (55.56%) తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. వారి తర్వాత భారత్ ఐదో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు, ఈ మ్యాచ్‌ను విజయవంతంగా డ్రా చేసుకున్న శ్రీలంక 33.33 పీసీటీతో ఆరో స్థానంలో ఉంది. ఎస్ఎస్‌సీ మైదానంలో జరిగిన రెండో టెస్టులో చివరి రోజు భారత్ గెలుపు ఖాయమనిపించింది. కానీ, శ్రీలంక బ్యాటర్ సోనల్ దినుష (133 నాటౌట్) అద్భుతమైన పోరాట పటిమతో వీరోచిత శతకం బాది టీమిండియా ఆశలపై నీళ్లు చల్లాడు. 16 పరుగుల స్వల్ప ఆధిక్యంతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన లంక, తొలి సెషన్‌లోనే వికెట్ నష్టపోకుండా 100 పరుగులు జోడించింది. దినుషకు కేశర నువంత (46) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. భోజన విరామం తర్వాత మానవ్ సుతార్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టినా, క్రీజులో పాతుకుపోయిన దినుష పట్టు వదల్లేదు. లహిరు కుమారతో కలిసి మ్యాచ్‌ను డ్రా దిశగా నడిపించాడు. భారత బౌలర్లు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరికి కెప్టెన్ శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ వంటి పార్ట్‌టైమ్ బౌలర్లు బౌలింగ్ చేశారంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చివరకు ఇరుజట్ల కెప్టెన్ల అంగీకారంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించారు. ఇప్పటికే తమ డబ్ల్యూటీసీ సైకిల్‌లో దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌తో సిరీస్‌లు పూర్తి చేసుకున్న భారత్‌కు రాబోయే సిరీస్‌లు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ఏడాది నవంబర్‌లో న్యూజిలాండ్‌తో వారి గడ్డపై రెండు టెస్టులు, ఆ తర్వాత స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే ఈ సిరీస్‌లలో అసాధారణ ఆటతీరుతో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం టీమిండియాకు తప్పనిసరి.

టీ20లో గోల్డెన్ హ్యాట్రిక్.. తొలి మూడు బంతులకు మూడు వికెట్లు

తొలి 3 బంతుల్లోనే 3 వికెట్లతో గోల్డెన్ హాట్రిక్

ముగ్గురు బ్యాటర్లు డకౌట్

దీబన్ లింగేశ్ టీఎన్‌పీఎల్‌లో చరిత్ర

99 పరుగులకే ట్రిచీ గ్రాండ్ చోళాస్ ఆలౌట్

ఫైనల్లో తిరుప్పూర్ తమిళన్స్-మదురై పాంథర్స్ ఢీ

తమిళనాడు ప్రీమియర్ లీగ్ (టీఎన్‌పీఎల్)లో బుధవారం అద్భుతం చోటుచేసుకుంది. కేవలం మూడు బంతుల్లోనే మూడు వికెట్లు పడిపోయాయి. పైగా ముగ్గురు బ్యాటర్లు ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరారు. కోవై కింగ్స్‌తో క్వాలిఫయర్-2లో ట్రిచీ గ్రాండ్ చోళాస్ బ్యాటింగ్‌లో ఈ షాకింగ్ ఘటన జరిగింది. 184 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ట్రిచీకి కె. దీబన్ లింగేశ్ తొలి ఓవర్లోనే చుక్కలు చూపించాడు. మొదటి మూడు బంతుల్లోనే కె. రాజ్‌కుమార్, ఎస్. శ్యామ్ సుందర్, జగన్నాథన్ కౌశిక్‌లను ఔట్ చేశాడు. ముగ్గురూ డకౌట్ కావడంతో ట్రిచీ ఆరంభంలోనే కుప్పకూలింది. ఈ ప్రదర్శనతో దీబన్ లింగేశ్ టీఎన్‌పీఎల్ చరిత్రలో అరుదైన రికార్డు సృష్టించాడు. లీగ్‌లో గోల్డెన్ హ్యాట్రిక్ సాధించిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంటే వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీయడంతో పాటు, ఆ ముగ్గురు బ్యాటర్లు కూడా సున్నాకే వెనుదిరిగారు. ట్రిచీ ఇన్నింగ్స్‌లో మరో రెండు డకౌట్లు కూడా నమోదయ్యాయి. మణిమారన్ సిద్ధార్థ్ జాఫర్ జమాల్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత ఆర్. దివాకర్ అధిసయరాజ్ డేవిడ్‌సన్‌ను పెవిలియన్‌కు పంపాడు. చివరికి ట్రిచీ 99 పరుగులకే ఆలౌటైంది. సిద్ధార్థ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిళన్స్ టీఎన్‌పీఎల్ 2026 ఫైనల్‌కు చేరింది. ఆగస్టు 28న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో మదురై పాంథర్స్‌తో టైటిల్ పోరులో తలపడనుంది.

న్యూజిలాండ్‌లో టీమిండియా పర్యటనకు భారీ క్రేజ్.. 48 గంటల్లోనే 26 వేల టికెట్ల అమ్మకం

48 గంటల్లో 26 వేల టికెట్లు అమ్ముడు

భారత్ 12 మ్యాచ్‌ల పర్యటనకు భారీ డిమాండ్

ఈడెన్ పార్క్ మ్యాచ్‌లకు అత్యధిక క్రేజ్

హాగ్లీ ఓవల్ మ్యాచ్‌ల టికెట్లకు జోరుగా స్పందన

సెప్టెంబర్ 7 నుంచి సాధారణ విక్రయాలు

టీమిండియా న్యూజిలాండ్ పర్యటనకు ఇప్పటినుంచే భారీ క్రేజ్ కనిపిస్తోంది. న్యూజిలాండ్ క్రికెట్ అంతర్జాతీయ సీజన్ టికెట్ విక్రయాలు రికార్డు స్థాయిలో ప్రారంభమయ్యాయి. క్రికెట్ నేషన్ సభ్యుల ప్రీ-సేల్ మొదలైన 48 గంటల్లోనే 26 వేల టికెట్లు అమ్ముడయ్యాయి. భారత్ అక్టోబర్‌లో న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. 12 మ్యాచ్‌ల సుదీర్ఘ మల్టీ-ఫార్మాట్ సిరీస్‌లో భాగంగా టీ20లు, వన్డేలు, టెస్టులు జరగనున్నాయి. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరిగే పరిమిత ఓవర్ల మ్యాచ్‌లకు టికెట్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. క్రైస్ట్‌చర్చ్‌లోని 9 వేల సీట్ల హాగ్లీ ఓవల్‌కు కూడా టికెట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అక్టోబర్ 22, 24 తేదీల్లో జరిగే తొలి రెండు టీ20లకు ఈ స్టేడియం పూర్తిగా నిండిపోయే అవకాశం ఉంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు జరిగే రెండో టెస్టుకు కూడా భారీ స్పందన వస్తోంది. వెల్లింగ్టన్‌లోనూ టికెట్లకు డిమాండ్ పెరిగింది. హెచ్ఎన్ఆర్‌వై స్టేడియంలో మూడో టీ20, రెండో వన్డే జరగనున్నాయి. తొలి టెస్టు నవంబర్ 19న బేసిన్ రిజర్వ్‌లో ప్రారంభమవుతుంది. భారత పర్యటనపై అభిమానుల్లో ఉన్న ఉత్సాహమే రికార్డు విక్రయాలకు కారణమని న్యూజిలాండ్ క్రికెట్ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ ఆఫీసర్ గ్లెన్ క్రిట్చ్‌లీ తెలిపారు. గత సీజన్‌లో ఉన్న ధరలనే కొనసాగించామని చెప్పారు. క్రికెట్ నేషన్ కోడ్‌తో ఒక్కో టికెట్ ధర 30 న్యూజిలాండ్ డాలర్లలోపే ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 7 నుంచి సాధారణ టికెట్ విక్రయాలు ప్రారంభమవుతాయి. క్రికెట్ నేషన్‌లో సభ్యత్వం తీసుకున్న అభిమానులు ముందస్తు విక్రయాల్లో పాల్గొనవచ్చు. వారికి టికెట్లపై 15 శాతం రాయితీ లభిస్తుంది. పలు మ్యాచ్‌లకు హాజరయ్యేవారి కోసం 'ది ఫోర్', 'ది సిక్స్' గ్రూప్ టికెట్ ప్యాకేజీలను కూడా అందుబాటులో ఉంచారు.

శ్రీలంకతో రెండో టెస్టు డ్రా.. టెస్ట్ క్రికెట్ గెలిచిందన్న టీమిండియా కెప్టెన్ గిల్

భారత్, శ్రీలంక రెండో టెస్ట్ డ్రా.. 1-0తో సిరీస్ టీమిండియాదే

అజేయ సెంచరీతో లంకను ఆదుకున్న సోనల్ దినుష

వ్యూహాలపై ఎలాంటి పశ్చాత్తాపం లేదన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్

యువ బౌలర్ మానవ్ సుతార్‌పై గిల్ ప్రశంసల వర్షం

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనలే లక్ష్యమని స్పష్టం

భారత్, శ్రీలంక మధ్య కొలంబోలో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆఖరి రోజు భారత బౌలర్లను లంక బ్యాటర్లు సమర్థంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా, సోనల్ దినుష (133 నాటౌట్) అజేయ సెంచరీతో వీరోచితంగా పోరాడి మ్యాచ్‌ను కాపాడాడు. రెండో టెస్టు డ్రా అయినప్పటికీ, రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 1-0 తేడాతో కైవసం చేసుకుంది. క్లీన్‌స్వీప్ చేయాలన్న టీమిండియా ఆశలు నెరవేరలేదు. మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తమ వ్యూహాల్లో ఎలాంటి పొరపాటు లేదని స్పష్టం చేశాడు. "నిజాయతీగా చెప్పాలంటే, మేం చేయగలిగిందంతా చేశాం. మూడు రోజుల పాటు ఫీల్డింగ్ చేశాం. కానీ లంక బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. వారికి కొద్దిగా అదృష్టం కూడా కలిసొచ్చింది" అని గిల్ అన్నాడు. ఫాలో-ఆన్ నిర్ణయంపై మాట్లాడుతూ.. "జరిగిపోయిన తర్వాత దేని గురించైనా మాట్లాడొచ్చు. కానీ ఆ క్షణంలో ఏది ఉత్తమమనిపిస్తుందో ఆ నిర్ణయమే తీసుకుంటాం. ఈరోజు టెస్ట్ క్రికెట్ గెలిచింది" అని వ్యాఖ్యానించాడు. ఈ సిరీస్‌లో తమకు ఎన్నో సానుకూల అంశాలు ఉన్నాయని గిల్ తెలిపాడు. దేవ్‌దత్ పడిక్కల్, కేఎల్ రాహుల్, మానవ్ సుతార్ అద్భుతంగా రాణించారని ప్రశంసించాడు. ముఖ్యంగా, సిరీస్‌లో 16 వికెట్లు పడగొట్టి టాప్ వికెట్ టేకర్‌గా నిలిచిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్‌పై గిల్ ప్రశంసల వర్షం కురిపించాడు. "అతని బౌలింగ్‌లో స్థిరత్వం, బంతిని రిలీజ్ చేసే విధానం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భవిష్యత్తులో అతను మాకు కీలక బౌలర్ కాబోతున్నాడు" అని గిల్ వివరించాడు. రాబోయే అంతర్జాతీయ మ్యాచ్‌ల గురించి మాట్లాడుతూ.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధించడమే తమ లక్ష్యమని గిల్ స్పష్టం చేశాడు. "మైదానంలోనూ, వెలుపల మా ప్రదర్శన, సన్నద్ధతలో స్థిరత్వం చాలా ముఖ్యం. త్వరలో న్యూజిలాండ్ పర్యటనకు వెళుతున్నాం. ఆ తర్వాత స్వదేశంలో మంచి సిరీస్‌లు ఉన్నాయి. మాపై మాకు నమ్మకం ఉంది, కచ్చితంగా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుకుంటాం" అని ధీమా వ్యక్తం చేశాడు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com